
సాక్షి పల్నాడు

సోమవారం । 20 । మార్చి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 716 క్యూసెక్కులు విడుదల చేశారు. కాలువలకు 793 క్యూసెక్కులు వదిలారు.




నిత్యాన్నదానానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి ఆదివారం పలువురు భక్తులు విరాళాలను అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు.

కోవిడ్ జీరో

గుంటూరుమెడికల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదు. జిల్లాలో కరోనా మరణాలు ఎక్కడా సంభవించలేదు.



న్యూస్‌రీల్

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



పంచాంగాలను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి, ధర్మకర్తల మండలి చైర్మన్

చందోలు(పిట్టలవానిపాలెం): మండలంలోని చందోలులో వేంచేసి ఉన్న బగళాముఖి బండ్లమ్మ అమ్మవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వై.లక్ష్మణమూర్తి, హైకోర్టు ఆఫీసర్ డీవీ నాగేశ్వరరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.శ్రీదేవిలు దర్శించుకున్నారు. గుంటూరు హరి ఎంటర్‌ప్రైజెస్ వారు అమ్మవారి ఆలయానికి సమర్పించిన శోభకృత్ నామ ఉగాది పంచాంగాలను బోర్డు చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డితో కలిసి వారు ఆవిష్కరించారు.

అమరేశ్వరుని దర్శించుకున్న మంత్రి ఉషాశ్రీచరణ్



మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు

అమరావతి: ప్రసిద్ధ శైవపుణ్యక్షేత్రం అమరావతిలో వేంచేసియున్న బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామివారిని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదివారం దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు స్వాగతం పలికారు. అమరేశ్వర స్వామివారికి అభిషేకాలు, బాలచాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు స్వామివారి శేషవస్త్రాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ సచివాలయాల మండల కన్వీనర్ బి.హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

'పది' పరీక్షలకు పరిశీలకుల నియామకం

గుంటూరు ఎడ్యుకేషన్: ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం జిల్లాస్థాయిలో పరిశీలకులను నియమించింది. గుంటూరు, బాపట్ల జిల్లాలకు ఆర్‌ఎంఎస్‌ఏ డైరెక్టర్ పి.పార్వతి, పల్నాడు జిల్లాకు పాఠశాల విద్య ఆర్జేడీ వీఎస్ సుబ్బారావును పరిశీలకులుగా నియమించింది. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుని, పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలో పరిశీలకులు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంది.

దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): లోక సంరక్షణార్థం, సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఆదివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ జరిగింది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట కళావేదికపై ఆలయ అర్చకులు సూర్యభగవానుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తజనులందరికీ పరిపూర్ణమైన ఆరోగ్యం సిద్ధించాలని కాంక్షిస్తూ సేవ నిర్వహించామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. సేవలో పలువురు భక్తులు, ఉభయదాతలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్జిత సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 535.20 అడుగుల వద్ద ఉంది. ఇది 178.4758 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 9,387, ఎడమ కాలువకు 3,259, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 7,900, ఎస్‌ఎల్‌బీసీకి 2,000, వరద కాలువకి 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 22,866 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 814.00 అడుగుల వద్ద ఉంది. ఇది 36.7130 టీఎంసీలకు సమానం.

కష్టాల వడగండ్లు!

జిల్లాలో పలు చోట్ల కురిసిన వడగండ్ల వాన కర్షకులకు కడగండ్లనే మిగిల్చింది. దాదాపు గోళీ సైజులో పడిన వడగండ్లకు ఆరుబయట ఉన్న జనం భీతిల్లిపోగా, కోతకొచ్చిన మొక్కజొన్న నేలకొరిగింది. అకాల వర్ష కల్లోలానికి కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి తడిచిపోయి రైతుల కంట కన్నీరు మిగిలింది. పలు చోట్ల భారీవృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అధికారుల గ్రామాల్లో తిరుగుతూ, రైతులకు సూచనలిస్తూ, పంట నష్టం అంచనా వివరాలను సేకరించారు.

- పల్నాడు జిల్లాలో పలు ప్రాంతాల్లో వడగండ్లతో కూడిన జోరువాన
- అకాల వర్షంతో కొన్ని చోట్ల పంట నష్టం
- పలు చోట్ల కూలిన విద్యుత్ స్తంభాలు, ఇళ్లు
- పంట నష్టం వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు

సాక్షి, నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వడగండ్ల వాన కురిసింది. నరసరావుపేట, రొంపిచర్ల, నాదెండ్ల, చిలకలూరిపేట, యడ్లపాడు, ఈపూరు, శావల్యాపురం తదితర మండలాల్లో జోరువానతోపాటు వడగండ్ల వాన కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. చిన్న గోళీ సైజులో ఉన్న వడగండ్లు ఆకాశం నుంచి వేగంగా గాలితో కలిసి నేలను తాకాయి. అకాల వర్షాలకు కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిపై కప్పిన పట్టాలపైకి నీరు చేరడంతో కొన్ని చోట్ల మిర్చి తడిచిపోయింది. పొగాకు, మొక్కజొన్న, మిరప రైతులకు వర్షం నష్టాన్ని తెచ్చిపెట్టింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న పంట పలు చోట్ల నేలకొరిగింది. కొత దశలో ఉన్న మొక్కజొన్న పంట నేలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్నను పలు గ్రామాల్లో మిషన్‌తో కోస్తున్నారు. పంట నేలవాలడం వలన మిషన్ కోత కష్టంగా మారుతుంది. కూలీలతో కండెలు విరిచి విత్తనాలు తీయడం రైతులకు అదనపు భారం కానుంది. ఇప్పటికే కోసి ఆరబెట్టిన మొక్కజొన్న పంట వర్షంపాలు కాకుండా ఉండేందుకు రైతులు పట్టాలు కప్పి తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. అలాగే మిర్చి కోతలు ముమ్మరంగా సాగుతున్న సమయంలో వర్షాలు రావడంతో కోతలు నిలిచిపోయాయి. సాయంత్రం సైతం ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో నీరు చేరకుండా ఉండేందుకు కల్లాల చుట్టూ కాలువలు తీశారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు...

జిల్లాలో నకరికల్లు, రొంపిచర్ల మండలాల్లో సుమారు 150 విద్యుత్ స్తంభాలు ఈదురుగాలులకు పడిపోయాయి. దీని ప్రభావంతో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు పడిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరిస్తున్నారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్ స్తంభాలను రైతుల సహకారంతో పంటలు దెబ్బ తినకుండా తీసి, కొత్తవి ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ లేకపోవడంతో తాగునీటికి ప్రజలు అవస్థలు పడ్డారు. చేతిపంపులను ఆశ్రయించి దూరం నుంచి మోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు నకరికల్లు ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్‌లు పనిచేయకపోవడంతో ప్రజల మధ్య సంబంధాలు తెగిపోయినట్లయింది. రొంపిచర్ల, నకరికల్లు మండలాల్లో పలు గృహాలు వర్షానికి దెబ్బతిన్నాయి. రెవెన్యూ అధికారులు వాటి వివరాలను నమోదు చేసుకున్నారు.



నరసరావుపేట రూరల్ మండలంలో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిపై కప్పిన పట్టాలపైకి చేరిన నీరు

పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు..

ఈదురు గాలుల వలన సంభవించిన పంటనష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి అన్నారు. ఆదివారం నకరికల్లు మండలంలోని కుంకలగుంట గ్రామంలో ఈదురుగాలుల కారణంగా వాలిపోయిన మొక్కజొన్న, అరటి పంటలను ఆదివారం పరిశీలించారు. పొలంలో నీళ్లు నిల్వలేకుండా కాలువల ద్వారా బయటకు పంపించాలని రైతులకు సూచించారు. కోతకోసిన మొక్కజొన్న కండెలను నాలుగైదురోజులు ఎండలో ఎండబెట్టాలన్నారు. వర్షప్రభావం ఉన్న అన్ని మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ, ఉద్యానశాఖాధికారులు పరిశీలించి, వివరాలు నమోదు చేస్తున్నారు.



ఈపూరు మండలంలో నేలవాలిన మొక్కజొన్న పంట



నరసరావుపేట పట్టణంలో కురిసిన వడగండ్ల వాన

రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నరసరావుపేట: పట్టణంలోని బరంపేటలో గల విద్యుత్ ఆఫీసు పక్కనే ఉన్న శ్రీరస్తు కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.ఏడుకొండలు ఆదివారం వెల్లడించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, పల్నాడు, నరసరావుపేట, ప్రకాశం జిల్లాలలోని హెచ్‌టీ వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ ఫోరంను నిర్వహిస్తున్నామన్నారు. సరఫరాలో ఎటువంటి సమస్య ఉన్నా రాతపూర్వకంగా సర్వీసు కనెక్షన్ నెంబరు, పూర్తి అడ్రస్, సెల్ నంబరుతో పోస్టు ద్వారా లేదా వ్యక్తిగతంగా హాజరై తెలియజేయాలన్నారు. ఫిర్యాదుల కోసం ఎటువంటి డబ్బులు, వకీలును పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చే సమస్యలు, విద్యుత్ హెచ్చుతగ్గులు, మీటరు ఎక్కువగా తిరుగుట, ఆగిపోవుట, నూతన సర్వీసులు ఇచ్చేందుకు నిరాకరణ, జాప్యం, సరఫరాకు సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.

రేపు ఆరు రేవులకు బహిరంగ వేలం

గుంటూరుఎడ్యుకేషన్: జెడ్పీ ఆధీనంలోని కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఆరు రేవులకు ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణానదిలో పడవలు, బల్లకట్టు నడుపుకొనేందుకు సుంకం వసూలు చేసుకునే నిమిత్తం 2023–24 సంవత్సరానికిగాను ఈనెల 9వ తేదీన 12 రేవులకు నిర్వహించిన బహిరంగ వేలంలో ఆరు రేవులకు సంబంధించి వేలం పూర్తయిందని తెలిపారు. అచ్చంపేట మండలంలోని మాదిపాడు, పుట్లగూడెం, మాచవరం, గోవిందాపురంలలో బల్లకట్టు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగిలో పడవలు తిప్పుకొనేందుకు తిరిగి మంగళవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతన్నకు లక్కీడ్రిప్!

ఉద్యాన రైతులకు రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు

- చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీపై బిందు, 55 శాతంతో తుంపర సేద్యం పరికరాలు
- పల్నాడు జిల్లాలో 1,500 హెక్టార్లలో ఏర్పాటుకు లక్ష్యం
- ఇప్పటికే 1,046 హెక్టార్లలో పరికరాలు అమర్చుకున్న 1,158 మంది రైతులు
- ఆర్బీకేల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ

సాక్షి, నరసరావుపేట: రాష్ట్రంలో సూక్ష్మ సేద్యంను ప్రోత్సహించడంలో భాగంగా బిందు, తుంపర సేద్య పరికరాలను సరఫరా చేయడానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోంది. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడమే లక్ష్యంగా సూక్ష్మ సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రైతులకు రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు సమకూర్చనుంది. పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ... సాగును లాభదాయకంగా మార్చేందుకు పూనుకుంది. గత ప్రభుత్వం డ్రిప్, స్ప్రింకర్ల కంపెనీలకు బకాయిలు ఉండటంతో సూక్ష్మసాగు అమలుకు కొంత ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాయితీపై డ్రిప్, స్ప్రింకర్ల పరికరాలను విరివిగా అందజేస్తున్నారు.

పల్నాడు జిల్లాలో 1,328 హెక్టార్లకు అనుమతి

పల్నాడు జిల్లాలో సుమారు 50 వేల మంది రైతులు 81,590 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు చేస్తున్నారు. వీరిలో ఔత్సాహిక రైతులకు సాగు పద్ధతులపై ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈఏడాది జిల్లాలో 1,500 హెక్టార్లలో సూక్ష్మ సేద్య పరికరాలు అమర్చేలా అధికారులు పనిచేస్తున్నారు. సూక్ష్మ సేద్య పరికరాల కోసం ఆర్బీకేలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాలో 1,328 హెక్టార్లలో బిందు, తుంపర సేద్య పరికరాల కోసం 1,391 మంది రైతులకు పరిపాలనా అనుమతులు వచ్చాయి. ఇందులో ఇప్పటికే 1,046 హెక్టార్లలో 1,158 రైతుల పొలాల్లో బిందు, తుంపర సేద్యం పరికరాలు అమర్చి పంటలకు నీరు అందిస్తున్నారు. సుమారు 80 శాతం మంది డ్రిప్ యంత్రాలకు, 20 శాతం మంది స్ప్రింక్లర్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.



ములుకూరులో డ్రాగన్ ఫ్రూట్ తోటలో ఏర్పాటు చేసిన డ్రిప్ పరికరాలు

సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ

సూక్ష్మ సేద్యం పథకంలో ఐదు ఎకరాలు లోపు ఉన్న సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. డ్రిప్ యూనిట్ విలువలో 10 శాతం రైతు భరించాల్సి ఉంటుంది. 5 నుంచి 12 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 50 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. డ్రిప్ విలువలో 50 శాతం రైతులు భరించాల్సి ఉంటుంది. ఇక స్ప్రింకర్ల యూనిట్లు ఐదు ఎకరాల లోపు రైతులకు 55 శాతం, 5–12 ఎకరాల మధ్య భూమి ఉన్న రైతులకు 45 శాతం రాయితీపై స్పింకర్ల పరికరాలు పొందవచ్చు. ఆర్బీకేల ద్వారా దరఖాస్తుచేసుకున్న రైతుల భూమి విస్తీర్ణం, బోరు సౌకర్యం తదిరత వివరాలను ఆర్బీకే సిబ్బందితో పాటు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ సహాయక సిబ్బంది పరిశీలిస్తారు. అర్హత కలిగిన రైతులకు పరికరాలను రాయితీపై అందిచేలా జాబితా సిద్ధం చేస్తారు. మూడేళ్లుగా విస్తారంగా వర్షాలు పడుతుండటం, నాగార్జునసాగర్, పులిచింతలకు ఏటా నీరు వస్తుండటంతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ముఖ్యంగా మాచర్ల, గురజాల, రెంటచింతల, దుర్గి, బొల్లాపల్లి, వెల్దుర్తి, పిడుగురాళ్ల, నరసరావుపేట తదితర ప్రాంతాల్లో డ్రిప్, స్ప్రింకర్లకు డిమాండ్ పెరిగింది.


సూక్ష్మ సేద్యంతో అధిక దిగుడులు పొందుతున్నారు



సేద్యంలో తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు పండించేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. సబ్సిడీ పరికరాలు అర్హులైన రైతులకు మాత్రమే అందేలా చూస్తున్నాం. ఇప్పటికే 1,046 హెక్టార్లలో పరికరాలు అమర్చాం. కమర్షియల్ రైతులు బాగా లాభపడుతున్నారు. డ్రాగన్, తైవాన్ జామ, కూరగాయల రైతులు గతంలో కంటే అధిక దిగుబడులు పొందుతున్నారు. జిల్లాలో వచ్చే ఏడాది 5,000 హెక్టార్లలో సూక్ష్మ సేద్య పరికరాలు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాము.

–సీహెచ్ ఆంజనేయులు, పల్నాడు జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి

సబ్సిడీపై పరికరాలు ఇవ్వడం సంతోషం



నాకున్న 3.53 ఎకరాల్లో బత్తాయి పంట సాగు చేస్తున్నాను. డ్రిప్ వల్ల నీటి వసతి సమస్య తీరుతుందని దరఖాస్తు చేసుకున్నాను. రెండు హెక్టార్ల లోపు రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తుండటం చాలా ఉపయోగం. రైతుల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం ఖర్చు రూ.52,042గాను నేను కేవలం రూ.14,483 డీడీ కట్టాను. నేను దరఖాస్తు చేసుకున్న వెంటనే అర్హత గుర్తించి పరికరాలు అమర్చారు.

– తోటకూర సైదయ్య, రైతు, ముటుకూరు గ్రామం, దుర్గి మండలం

పేదింటి విద్యకు జగనన్న దీవెన

- జిల్లాలో 39,790 మంది విద్యార్థులకు రూ.32.46కోట్లు పంపిణీ
- సీఎం వైఎస్ జగన్ ప్రసంగాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్, అధికారులు
- విద్యార్థులకు మెగా చెక్కు అందజేత



విద్యార్థులు, తల్లిదండ్రులకు మెగా చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: పల్నాడు జిల్లాకు సంబంధించి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద 2022 అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి 39,790 మంది విద్యార్థులకు, 35,989 మంది తల్లుల ఖాతాలో రూ.32.46 కోట్ల నిధులను ముఖ్యమంత్రి జమ జేశారని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నుంచి డీబీటీ విధానంలో నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి అధికారులు, విద్యార్థులతో కలిసి వీక్షించారు. జిల్లాకు సంబంధించి ఎస్సీ వెల్ఫేర్ శాఖ ద్వారా 7887 మంది విద్యార్థులకు రూ.7.88కోట్లు, ఎస్టీ సంక్షేమ శాఖ ద్వారా 2817 విద్యార్థులకు రూ.1.87కోట్లు, వెనుకబడులు తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 12,259 మంది విద్యార్థులకు రూ.8.73 కోట్లు, ఈబీసీ కింద 10,084 మంది విద్యార్థులకు రూ.9.05 కోట్లు, 3031 కాపు వర్గానికి చెందిన వారికి రూ.2.27 కోట్లు, ముస్లిం మైనారిటీ శాఖ ద్వారా 3582 మంది విద్యార్థులకు రూ. 2.55కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ ద్వారా 129 మందికి రూ.11లక్షలు, వెరసి మొత్తం రూ.32.46 కోట్లు తల్లులు ఖాతాల్లో జమైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు రూ.32.46 కోట్ల భారీ చెక్కును విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కలిపి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.ఓబుల నాయుడు, డీటీడబ్ల్యూఓ వరలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): ప్రస్తుత 2022–23 ఆర్థిక సంవత్సరంలో కృష్ణపట్నం ఓడ రేవు సైడింగ్ ద్వారా రికార్డు స్థాయిలో 12.95 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేసి దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ అరుదైన ఘనత సాధించింది. మార్చి 18న బొగ్గు రవాణా చేయడం ద్వారా 2014–15 ఆర్థిక సంవత్సరంలో ఉన్న 12.94 మిలియన్ టన్నుల రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు ప్రైవేటు సైడింగ్ లిమిటెడ్ సంస్థ ద్వారా మొత్తం 17.40 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయగా, అందులో 75 శాతం బొగ్గుదే. ఈ పోర్టు సైడింగ్ నుంచి బొగ్గు, ఎరువుల రవాణా ద్వారా 2021–22 ఆర్థిక సంవత్సరంలో విజయవాడ డివిజన్ రూ.923.61 కోట్ల ఆదాయం ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 110 శాతం అధికంగా రూ.1,940.23 కోట్ల ఆదాయం ఆర్జించింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 13 రోజులు ఉండటంతో రూ.2000 కోట్ల మైలు రాయిని దాటేందుకు కృషిచేస్తామని రైల్వే అధికారులు తెలిపారు. డీఆర్‌ఎం శివేంద్రమోహన్ విశేషంగా కృషిచేసిన సీనియర్ డీసీఎం వి.రాంబాబు, డీసీఎం జి.సోమశేఖర్‌నాయుడు, కమర్షియల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ సాధారణం

అర్ధ గంటలోనే సర్వదర్శనం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఆదివారం భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాల ప్రభావానికి తోడు ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కావడంతో దుర్గమ్మ సన్నిధిలో రద్దీ తగ్గుముఖం పట్టింది. ఆదివారం తెల్లవారుజామున కొద్దిగా రద్దీ కనిపించినప్పటికీ పది గంటల తర్వాత అంతగా లేదు. దీంతో సర్వ దర్శనానికి అరగంట సమయం పట్టగా, రూ. 100, రూ.300 , రూ. 500 టికెటు క్యూలైన్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి మహా నివేదనకు కొంతసేపు అన్ని దర్శనాలు నిలిపివేసినా క్యూలైన్‌లో రద్దీ కనిపించలేదు. ఇక ఆర్జిత సేవల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది.

సుబ్బారాయుడి హుండీ ఆదాయం రూ.8.41 లక్షలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కొత్తపేట ఇంద్రకీలాద్రిపై కొలువున్న సుబ్బారాయుడికి రూ.8.41 లక్షల ఆదాయం హుండీ కానుకల ద్వారా లభించింది. కొత్తపేటలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల హుండీలను లెక్కించారు. ఏడాది తర్వాత కానుకలను లెక్కించగా రూ.8,41,303 ఆదాయం లభించింది. అలాగే 13 అమెరికన్ డాలర్లు లభించాయి. దేవదాయ ధర్మదాయ శాఖ పశ్చాన బావాజీ మఠం కార్యనిర్వహణాధికారి ఎస్వీ సాంబశివరావు పర్యవేక్షించారు.

27 నుంచి కేవీపీఎస్ శిక్షణ తరగతులు

సత్తెనపల్లి: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర శిక్షణ తరగతులు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గంజిమాల రవిబాబు తెలిపారు. పట్టణంలోని పుతుంబాక భవన్‌లో కేవీపీఎస్ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం చింతపల్లి నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. రవిబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా అమరావతిలో నిర్వహించనున్న తరగతులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగమైన బీజేపీ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలో మనుధర్మ శాస్త్ర భావజాలాన్ని విస్తృతంగా ప్రచారంలోకి పెడుతున్న నేపథ్యంలో దేశంలో దళితులు,గిరిజనులు, మహిళలు, మైనార్టీల మీద దాడులు, హత్యలు, లైంగిక దాడులు పెరుగు తున్నాయన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు వచ్చిన హక్కులను, చట్టాలను లేకుండా చేస్తున్న నేపథ్యంలో ఈ మనుధర్మ శాస్త్ర, రాజ్యాంగ వ్యతిరేక భావజాలాన్ని తిప్పి కొట్టడానికి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో కేవీపీఎస్ నాయకులు బొల్లెపల్లి రామారావు, నందిగం వీరబాబు, వి మాధవరావు, జడ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

వినుకొండలో భారీ చోరీ

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో భారీ దొంగతనానికి పాల్పడిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని పాత మార్కెట్ సమీపంలో గర్రెవారి వీధికి చెందిన వ్యాపారి కోట రామాంజనేయులు నివసం ఉంటున్నాడు. ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు రెచ్చిపోయారు. తాళం పగులకొట్టి ఇంట్లోని కీబోర్డులో ఉన్న రూ.15లక్షల నగదు, 20 సవర్ల బంగారం ఆభరణాలు దోచుకెళ్లారు. శుభాకార్యానికి వెళ్లి ఇంటికి వచ్చి చూసేసరికి దొంగతనం జరిగినట్లు ఆదివారం గుర్తించారు. బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీసీ పుటేజ్‌లో నమోదైంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

మల్లు స్వరాజ్యం చిరస్మరణీయురాలు


స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పించిన సీపీఎం నాయకులు

నరసరావుపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిరస్మరణీయురాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ప్రాంగణంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. సభకు పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివకుమారి అధ్యక్షత వహించారు. తొలుత మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం చివరివరకు పేద ప్రజల అభ్యున్నతికి పని చేశారన్నారు. భూస్వామ్య వ్యవస్థపై పోరుబాట సాగించి పోరాటంతో పాటు నిజాం నవాబు అరాచకాలకు ఎదురు నిలిచి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం కీలక పాత్ర పోషించారన్నారు. మల్లు స్వరాజ్యం లేని లోటు ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, నాయకులు జి.మల్లేశ్వరి, ఈవూరి మస్తాన్‌రెడ్డి, ఏవీకే దుర్గారావు, హుసేన్, జన విజ్ఞాన వేదిక నాయకులు సుభాష్ చంద్రబోస్, మహిళ నాయకురాలు ఎం.కవిత, ఫాతిమా, విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు లక్ష్మీశ్వరరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోట సాయికుమార్, రాజు పాల్గొన్నారు.

చేనేతలు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలి

చేనేతల సన్నాహక సమావేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సునీత

చీరాల: చేనేతలు అందరు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధనకు ముందడుగు వేయాలని పలువురు చేనేత రంగ ప్రతినిధులు సూచించారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చీరాల ప్రాంత చేనేతల సన్నాహక సమావేశాన్ని ఆదివారం చీరాలలో నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్సీ పోతుల సునీత, బీసీ కమిషన్ మెంబర్ అవ్వారు ముసలయ్య, జాతీయ అధ్యక్షుడు బండారు ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు ఓంకారయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ చేనేతలు అందరం కలిసి ఐక్యంగా ఉండటంతో పాటుగా సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. వ్యాపార, రాజకీయంగా చేనేతలు వృద్ధి సాధించాలని, చేనేతలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో రాజకీయ పార్టీలు చేనేతలకు గుర్తింపునిచ్చి సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంక్షేమ సంఘం పెద్దల కమిటీ చైర్మన్ టి.వెంకటేశ్వర్లు, చీరాల, వేటపాలెం మండలాల జెడ్పీటీసీలు ఆకురాతి పద్మినీ, బండ్ల తిరుమలాదేవి, రమణ మహేష్‌లు మాట్లాడారు. చేనేత సంఘాల ప్రతినిధులు డి.రమేష్, బి.బాబు, రాజశేఖర్, శ్రీను, పరదేశీ, రజనీకాంత్, శ్రీనివాసులు, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం

- గాంధీ, సుభాష్ చంద్రబోస్, పొట్టి శ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ
- హాజరైన శాప్‌నెట్ చైర్మన్ బాచిన, మాజీ మంత్రి శిద్దా, ఎమ్మెల్యే రాంబాబు


జాతీయ నాయకుల కాంస్యవిగ్రహాలను ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య, వెంకట రాంబాబు

అద్దంకి రూరల్: మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అద్దంకిలోని గాంధీబొమ్మ సెంటర్‌లో పునఃనిర్మించిన జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాలను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, కృష్ణచైతన్య ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి సుబ్బరాయుడు అధ్యక్షతన సభ నిర్వహించారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను ఒకే చోట ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటంలో గాంధీజీ, సుభాష్ చంద్రబోస్ వేర్వేరు మార్గాల్లో వెళ్లారన్నారు. మార్గాలు వేరైనా గమ్యం ఒకటేనన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులకు మంచి పేరు ఉందన్నారు. వీరు రాజకీయంలో కూడా ఉన్నత పదవులు చేపడుతున్నారన్నారు. మాజీ సీఎం కొణిజేటి రోశయ్య రాజకీయాల్లో అజాత శత్రువుగా ఉన్నారన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ మహానుభావులకు కులాన్ని ఆపాదించి ఖ్యాతిని తగ్గించవద్దన్నారు. గాంధీజీ, సుభాష్‌చంద్రబోస్, పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్యలు మన దేశంలో పుట్టడం మనకు గర్వకారణమన్నారు. మాజీ మంత్రి శిద్దారాఘవరావు మాట్లాడుతూ మహనీయులు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. వారు కుల సంపద కాదని జాతిసంపద అన్నారు. కార్యక్రమంలో తొలుతగా స్థానిక వాసవి కన్యాకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సాయంత్రం విష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు పద్మేష్, అనంతలక్ష్మీ, శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ కోట శ్రీనివాసకుమార్, వుటుకూరి ఉమా అన్నపూర్ణ, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి కాశీరంగ జనార్దన్, స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

పర్చూరు: ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని ఏదుబాడులో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ చెంచు ప్రసాద్ అందించిన వివరాలు.. గ్రామానికి చెందిన నిజాంపట్నం నిర్మల(47) నాలుగు ఎకరాలు పొగాకు, 2 ఎకరాలు మిరప సాగు చేసింది. అకాల వర్షానికి పంట దెబ్బ తినడంతోమనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. సోదరుడు శంకరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

44 టీఎంసీలకు చేరిన పులిచింతల ప్రాజెక్టు



అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నీటి సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ఎగువ పరీవాహక ప్రాంతాలలో కురిసిన వర్షం నీరు వచ్చి చేరడంతో ప్రస్తుత నీటి నిల్వ 44.1326 టీఎంసీలకు చేరింది. ఇది 173.9480 అడుగుల లోతుతో సమానం. ప్రాజెక్టు రేడియల్ గేట్స్ మొత్తం మూసి ఉంచినట్లు ప్రాజెక్టు ఏఈ రాజశేఖర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఎగువ నుండి 4,000 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా, క్రస్ట్ గేటు లీకుల ద్వారా దిగువ 200 క్యూసెక్కులు మాత్రమే వెళుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కృష్ణా, డెల్టా ప్రాంత రైతులకు రెండు సీజన్ల పాటు ఏడాదిలో రెండు పంటలు పండించుకునేందుకు అవసరమైన సాగునీరు నిల్వ ఉంది. గత నాలుగేళ్లుగా ప్రతి ఏటా ప్రాజెక్టులో 44 టీఎంసీలకు నీరు చేరుతూనే ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ ప్రాజెక్టులో 25 నుంచి 30 టీఎంసీలకు మించి నిల్వ ఉన్న పరిస్థితి లేదు.

అద్దంకి శాసనం కోసం ప్రభుత్వ కృషి హర్షణీయం

బాపట్ల అర్బన్: అద్దంకి పద్య శాసనాన్ని తిరిగి రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం హర్షణీయమని ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాయడం ముదావహం అని, ఇది తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి పద్యశాసనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. 12 శతాబ్దాల క్రితం బాపట్ల జిల్లాలోని అద్దంకిలో ఈ పద్య శాసనం వెలుగు చూసిందన్నారు. అంటే తెలుగు సాహిత్యంలో తొలి కిరణాలు బాపట్ల జిల్లా నుంచే ప్రసరించాయన్నారు.
తెలుగు సాహిత్యం బాపట్ల జిల్లాలోనే ఓనమాలు దిద్దుకున్న విషయాన్ని వెల్లడించారు. సంస్కృత భాషాపెత్తనాన్ని ధిక్కరించి, తెలుగు పద్యాలను శాసనాల కెక్కించిన కవులు ఆనాడే జిల్లాలో ఉండడం మనకు గర్వకారణమన్నారు. తెలుగు పద్య మహా సౌధానికి పునాదిరాళ్లు మోసినవారు మన జిల్లా వారు కావడం విశేషమన్నారు. తూర్పు చాళుక్య మహారాజగు మూడవ గుణగ విజయాదిత్యుడు కాలం నాటిది ఈ శాసనమన్నారు. ఆయన సేనాధిపతి పాండురంగడు క్రీస్తు శకం 848లో దీనిని వేయించారని చరిత్ర చెబుతోందన్నారు. అద్దంకి పొలాల్లో ఇది లభ్యమైందని, తరువాత 1922లో దీనిని చెన్నై ఎగ్మోర్‌లోని ప్రభుత్వ మ్యూజియానికి తరలించినట్లు చరిత్ర చెబుతోందని వివరించారు. దానిని వందేళ్ల తర్వాత రాష్ట్రానికి తిరిగి తీసుకురావడానికి ప్రయత్నాలు జరగడం ఆహ్వానించదగ్గ పరిణామంగా పేర్కొన్నారు.

అందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణములు గడువు తీరినను, తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తే.30-03-2023 మధ్యాహ్నం గం॥ 1-00లకు బ్యాంక్ పరిపాలనా కార్యాలయంలో 2/13 బ్రాడీపేట, గుంటూరు ఆవరణలో బంగారు నగలు వేలం నిర్వహించబడును. వేలం నోటీసు అందని ఋణగ్రహీతలు ఈ వేలం ప్రకటనను నోటీసుగా భావించవలెను. పాక్షికంగా కేదా పూర్తిగా ఆపివేయుటకు తదుపరి ఎట్టి ముందస్తు నోటీసులు ఇవ్వబడవు. వేలము ఆపివేయుటకు ఇతర మార్పులు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కు కలిగి ఉన్నది.

క్ర.సం.	ఋణ ఖాతా నెం	ఋణ గ్రహీత పేరు	తండ్రి/భర్త పేరు	చిరునామా	[illegible]
		నెకరికల్లు బ్రాంచ్			
1	805012140855	భరత్ వెంకట రామరాజు	సత్య నారాయణ	చీమలమర్రి	20.2
2	805012141316	మొగిలిచర్ల శ్రీనివాసరావు	గోపాలం	పల్లగుంట్ల	20
3	805012141699	ఐత్తుల సుబ్బారెడ్డి	వెంకటస్వామిరెడ్డి	నరసింగపాడు	20
4	805012142211	షేక్ నాగులమీరా	[illegible]	నెకరికల్లు	30.4
5	805012143825	ఉడత వి.ఎస్.నాగేశ్వరరావు	వెంకటసుబ్బారావు	రూపెనగుంట్ల	41
6	805012144245	[illegible]	కోటిరెడ్డి	నరసింగపాడు	18.2
7	805012144936	షేక్ ఇస్మాయిల్ ఫరీద్	హుస్సేన్	నెకరికల్లు	23
8	805012145545	[illegible] వెంకటరత్నం	వెంకటస్వామి	[illegible]	9.2
9	805012147567	షేక్ నాగూర్	నన్నే సాహెబ్	నెకరికల్లు	30.5
10	805012149881	మొగిలిచర్ల శ్రీనివాసరావు	గోపాలం	పల్లగుంట్ల	17
11	805012150819	[illegible] శివమ్మ	కృష్ణారావు	పల్లగుంట్ల	59
12	805012150670	[illegible] పెద్దరంగారావు	హనుమంతరావు	గుండ్లపల్లి	53
13	805012151493	[illegible] ఇస్మాయేలు	[illegible]	నెకరికల్లు	8
14	805012151617	భరత్ వెంకటరామరాజు	సత్యనారాయణ	చీమలమర్రి	53
15	805012151674	నూరేపల్లి వెంకట శివ	కోటి నాగయ్య	నెకరికల్లు	54
16	805012151685	నూరేపల్లి వెంకట శివ	కోటి నాగయ్య	నెకరికల్లు	55
17	805012152033	భరత్ వెంకట రామరాజు	సత్యనారాయణ	చీమలమర్రి	56
18	805012152088	షేక్ మీరావలి	ఖాసిం	నెకరికల్లు	17
19	805012153172	[illegible] శ్రీనివాసరావు	వెంకటేశ్వర్లు	[illegible]	6
20	805012153184	షేక్ మీరావలి	ఖాసిం	నెకరికల్లు	36
21	805012153467	కాసా రామకృష్ణ	సైదయ్య	నెకరికల్లు	64
22	805012153478	కాసా మల్లేశ్వరి	రామ కృష్ణ	నెకరికల్లు	60
23	805012154507	[illegible] హనుమంతరావు	సైదయ్య	నెకరికల్లు	15
24	805012156435	రామావత్ పర్యానాయక్	కోటి నాయక్	గుండ్లపల్లి	40
25	805012156446	రామావత్ పర్యానాయక్	కోటి నాయక్	గుండ్లపల్లి	15
26	805012157687	షేక్ [illegible] హుస్సేన్	జానీ సాహెబ్	నెకరికల్లు	31
27	805012158024	[illegible] బాలయ్య	చిన గురవయ్య	చీమలమర్రి	15
28	805012161412	షేక్ మస్తాన్‌వలి	మస్తాన్	[illegible]	12
29	805012163408	షేక్ మస్తాన్‌వలి	[illegible]	[illegible]	8
30	805012163600	[illegible] వెంకటేశ్వర్లు	శివయ్య	నెకరికల్లు	11
31	805012167287	[illegible] వెంకటేశ్వరరావు	లింగయ్య	చీమలమర్రి	13
32	805012168065	[illegible]	శ్రీనివాసరావు	నెకరికల్లు	44
33	805012168076	షేక్ [illegible] సైదా	[illegible]	[illegible]	13
34	805012168350	[illegible]	[illegible]	[illegible]	31
		మందడం బ్రాంచ్			
1	805011766702	[illegible] మహేష్	[illegible]	మందడం	8
2	805011768234	[illegible]	[illegible]	మందడం	15.6
		కొరిటెపాడు బ్రాంచ్			
1	805006653300	గోలి శ్రీనివాసరావు	గోలి [illegible]	కొరిటెపాడు,గుంటూరు	20
		సత్తెనపల్లి బ్రాంచ్			
1	805010650391	[illegible]	[illegible]	[illegible]	30
		రేపల్లె బ్రాంచ్			
1	805010012195	ఉప్పు నాగరాజు	రమణ	10వార్డ్,రేపల్లె	8
		చేబ్రోలు బ్రాంచ్			
1	805002324456	షేక్ సుభానీ	[illegible]	[illegible], చేబ్రోలు	16
2	805002318671	[illegible] శ్రీనివాసరావు	శివయ్య	[illegible]	51
3	805002324094	[illegible]	సుబ్బారావు	కొత్తరెడ్డిపాలెం	14
4	805002324232	[illegible]	[illegible]	[illegible]	15
		మంగళగిరి బ్రాంచ్			
1	805006636244	షేక్ షమీరా	[illegible]	యర్రబాలెం	11.5
2	805006636255	షేక్ షమీరా	[illegible]	యర్రబాలెం	36
		ఫిరంగిపురం బ్రాంచ్			
1	805007058391	[illegible]	యేసు	113-తాళ్లూరు	20
5	805007091982	[illegible]	[illegible]	[illegible]	10
		పెదకూరపాడు బ్రాంచ్			
1	805007779647	[illegible]	కృష్ణారావు	పెదకూరపాడు	30
		క్రోసూరు బ్రాంచ్			
1	805006906307	[illegible]	తిరుపతయ్య	[illegible]	36
2	805006909614	[illegible]	తిరుపతయ్య	[illegible]	6.6
3	805006916575	[illegible]	కోటేశ్వరరావు	[illegible]	19
4	805006903311	[illegible] రాణి	[illegible]	[illegible]	19
5	805006908601	[illegible]	నాగేశ్వరరావు	క్రోసూరు	40
6	805006906484	[illegible] రాణి	[illegible]	[illegible]	18
7	805006912005	[illegible]	[illegible]	[illegible]	16.5
		ITB తెనాలి బ్రాంచ్			
1	805004646302	[illegible]	వెంకటేశ్వర్లు	[illegible], తెనాలి	26.5
2	805004650162	[illegible]	సుబ్బారావు	[illegible]	40.0
3	805004651064	[illegible]	[illegible]	[illegible]	22.5
4	805004653731	[illegible] కోటేశ్వరరావు	[illegible]	[illegible]	34.6
5	805004654622	[illegible]	[illegible]	[illegible]	46.2
6	805004656483	[illegible]	[illegible]	[illegible]	15.6
7	805004656825	[illegible]	[illegible]	[illegible]	30.0
		భట్టిప్రోలు బ్రాంచ్			
1	805011936415	[illegible] చంద్రశేఖర్	కోటేశ్వరరావు	రేపల్లె	42
2	805011923632	[illegible]	[illegible]	[illegible]	31
3	805011902419	[illegible] గీతా	వెంకటేశ్వరరావు	[illegible]	23.5
4	805011923621	[illegible]	[illegible]	[illegible]	20
		ఖాజీపాలెం బ్రాంచ్			
1	805005101927	[illegible] సత్యనారాయణ	సుబ్బారావు	ఏ.వి.పాలెం	60
2	805005102763	[illegible] శ్రీనివాసరావు	[illegible]	[illegible]	23
3	805005099329	[illegible]	[illegible]	[illegible]	23
4	805005101143	[illegible] సత్యనారాయణ	[illegible]	[illegible]	60
5	805005083291	[illegible]	వెంకట్ రెడ్డి	జి.ఎస్.పాలెం	20
		సంతగుడిపాడు బ్రాంచ్			
1	805010534080	[illegible]	[illegible]	[illegible]	44
		దాచేపల్లి బ్రాంచ్			
1	805003602674	[illegible]	[illegible]	[illegible]	39
2	805003606930	[illegible]	[illegible]	దాచేపల్లి	6
3	805003589968	[illegible]	[illegible]	[illegible]	20
4	805003618221	[illegible]	[illegible]	దాచేపల్లి	8
5	805003600950	[illegible]	శ్రీనివాసరావు	దాచేపల్లి	80
		పొన్నూరు బ్రాంచ్			
1	805009117116	[illegible]	[illegible]	[illegible]	6
2	805009124383	[illegible]	[illegible]	[illegible]	32
3	805009124485	[illegible]	[illegible]	[illegible]	16
4	805009127612	[illegible]	[illegible]	[illegible]	48
5	805009128140	[illegible]	[illegible]	[illegible]	31
6	805009129223	[illegible]	[illegible]	[illegible]	6
7	805009132724	[illegible]	[illegible]	[illegible]	31
8	805009133217	[illegible]	[illegible]	[illegible]	15
9	805009134556	[illegible]	[illegible]	[illegible]	14
10	805009137185	[illegible]	[illegible]	[illegible]	50
11	805009137201	[illegible]	[illegible]	[illegible]	7
12	805009137563	[illegible]	[illegible]	[illegible]	25
13	805009137934	[illegible]	[illegible]	[illegible]	28
14	805009141660	[illegible]	[illegible]	[illegible]	20
15	805009141740	[illegible]	[illegible]	[illegible]	44
16	805009141853	[illegible]	[illegible]	[illegible]	7
17	805009141999	[illegible]	[illegible]	[illegible]	20
18	805009142132	[illegible]	[illegible]	[illegible]	12
19	805009142461	[illegible]	[illegible]	[illegible]	60
20	805009143077	[illegible]	[illegible]	[illegible]	47
21	805009143216	[illegible]	[illegible]	[illegible]	11
22	805009144560	[illegible]	[illegible]	[illegible]	36
23	805009144571	[illegible]	[illegible]	[illegible]	33
24	805009144616	[illegible]	[illegible]	[illegible]	22
25	805009144661	[illegible]	[illegible]	[illegible]	11
26	805009146854	[illegible]	[illegible]	[illegible]	30
27	805009148804	[illegible]	[illegible]	[illegible]	100
28	805009148816	[illegible]	[illegible]	[illegible]	43
29	805009148820	[illegible]	[illegible]	[illegible]	48
30	805009148848	[illegible]	[illegible]	[illegible]	90
31	805009148859	[illegible]	[illegible]	[illegible]	45
32	805009148860	[illegible]	[illegible]	[illegible]	50
33	805009154136	[illegible]	[illegible]	[illegible]	35
34	805009157308	[illegible]	[illegible]	[illegible]	20
35	805009157319	[illegible]	[illegible]	[illegible]	62
36	805009157829	[illegible]	[illegible]	[illegible]	7
37	805009157965	[illegible]	[illegible]	[illegible]	37
38	805009157976	[illegible]	[illegible]	[illegible]	44
39	805009162567	[illegible]	[illegible]	[illegible]	22
40	805009162668	[illegible]	[illegible]	[illegible]	11
41	805009162839	[illegible]	[illegible]	[illegible]	38
42	805009162840	[illegible]	[illegible]	[illegible]	24
43	805009163256	[illegible]	[illegible]	[illegible]	28
44	805009163297	[illegible]	[illegible]	[illegible]	21
45	805009163605	[illegible]	[illegible]	[illegible]	43
46	805009163616	[illegible]	[illegible]	[illegible]	15
47	805009163730	[illegible]	[illegible]	[illegible]	29
48	805009164337	[illegible]	[illegible]	[illegible]	58
49	805009166148	[illegible]	[illegible]	[illegible]	15
50	805009166433	[illegible]	[illegible]	[illegible]	40
51	805009166630	[illegible]	[illegible]	[illegible]	37
52	805009166681	[illegible]	[illegible]	[illegible]	8
53	805009166807	[illegible]	[illegible]	[illegible]	60
54	805009166218	[illegible]	[illegible]	[illegible]	60
55	805009166470	[illegible]	[illegible]	[illegible]	18
56	805009167270	[illegible]	[illegible]	[illegible]	13
57	805009167496	[illegible]	[illegible]	[illegible]	19
58	805009167860	[illegible]	[illegible]	[illegible]	26
59	805009168003	[illegible]	[illegible]	[illegible]	18.5
60	805009168376	[illegible]	[illegible]	[illegible]	6
61	805009168758	[illegible]	[illegible]	[illegible]	34
62	805009168167	[illegible]	[illegible]	[illegible]	28
		మాచర్ల బ్రాంచ్			
1	805006288792	[illegible]	[illegible]	[illegible]	18
2	805006294428	[illegible]	[illegible]	[illegible]	23
3	805006294610	[illegible]	[illegible]	[illegible]	95
4	805006296200	[illegible]	[illegible]	[illegible]	46
5	805006516964	[illegible]	[illegible]	[illegible]	30
6	805006517481	[illegible]	[illegible]	[illegible]	18
7	805006521453	[illegible]	[illegible]	[illegible]	33

ఋణగ్రహీతలు మరణించిన పక్షంలో బ్యాంకు నియమనిబంధనల ప్రకారం వారి రక్తబద్ధ వారసులకు వర్తించును. వేలంలో పాల్గొనదలచిన వారు తే. 30-03-2023 మధ్యాహ్నం 12గం॥లోపు రూ. 25వేలు ధరావత్తు చెల్లించవలయును. వేలము నియమ నిబంధనల వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్ ను సంప్రదించగలరు.

తేది : 19-03-2023
ప్రదేశం : గుంటూరు

సం/- ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
జి.డి.సి.సి.బ్యాంక్, గుంటూరు